కాంగ్రెస్‌ది నిరంకుశ పాలన

- బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్‌గౌడ్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 26 : కాంగ్రెస్ నిరంకుశ పాలనలో పోలీసులను వాడుకుంటున్నారని మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన అచ్చంపేట కోర్టు ఆవరణలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్వే.నం.523లో దివ్యాంగులకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న వారికి సరైన పట్టాలు లేవని ఇండ్లను కూలగొట్టాలన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్ అక్కడికి వెళ్లి వారిని పరామర్శించారని తెలిపారు. కక్ష్యసాధింపు పూరకే గతంలో వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చిందని, వాటిని నాశనం చేయాలనే దురుద్దేశంతో ఈ చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. శ్రీకాంత్‌గౌడ్ దొంగపట్టాలు సృష్టించారని అక్కడి కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో డిపార్ట్‌మెంట్‌ను వాడుకొని ఇలాంటి సెక్షన్ పెట్టి కేసులు బుక్‌చేశారని ఇది ఖచ్చితంగా ఫాల్స్ కేసని తమ తరపు న్యాయవాది కొట్లాడి విచారణ జరిపి న్యాయం జరిగే వరకు పోరాడు తాడనన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శంకర్ మాదిగ, కుంభం ప్రవీణ్‌గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని గౌరారానికి చెందిన హీర్యా కుటుంబ సభ్యులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఎల్‌వోసీ లెటర్‌ను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన చికిత్సకోసం రూ. 3లక్షల 50వేల ఎల్‌వోసీని మంజూరు చేయించి కుంటుంబ సభ్యులకు అందజేశారు.

విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలి

మాట్లాడుతున్న డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 26 : బడుగుబలహీన విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి ప్రభుత్వం అధిక బడ్జెట్ కేటాయించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఆయా పాఠశాలలను సందర్శించి నూతన ఉపాధ్యాయులతో సంఘం సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం డీటీఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లిఖార్జున్, ఉపాధ్యక్షుడిగా శ్రీకార్తిక్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు శంకర్‌రాథోడ్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు యాదగిరిరావు, మోతిరాం, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కేవీఎన్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు
- వంగూరు, అక్టోబర్ 26

కార్తీకమాసంలో యాత్రికులు సహకరించాలి

శ్రీశైలంలో పార్కింగ్ స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

శ్రీశైలం, అక్టోబర్ 26 : శ్రీశైల మహాక్షేత్రంలో వైభవంగా జరిగే కార్తీకమాసోత్సవాలకు వచ్చే యాత్రికుల వాహన పార్కింగ్ సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రపరిధిలో పర్యటించిన ఈవో ప్రధానపార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ పాఠశాల ఆవరణ, ఘంటామఠం ప్రాంతం, టూరిస్ట్ బస్టాండ్‌తోపాటు వలయ రహదారిపై కూడా వాహనాలు నిలుపుకొనేందుకు ఏర్పాట్లు చెయ్యనున్నట్లు చెప్పారు.

అన్నసత్రాల వద్ద పార్కింగ్‌కు లేదు

క్షేత్రపరిధిలో నిత్యాన్నదాన సత్రాలలో బస చేసేందుకు వచ్చే వాహనాలు పురవీధుల రోడ్లపై నిలిపేందుకు అనుమతిలేదని ఈవో హెచ్చరించారు. భక్తుల రద్దీ రోజుల్లో కాలినడకతో తిరిగే వారికి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. అత్యవసరాల కోసం సత్రాల ప్రాంగణంలో మాత్రమే వాహనాలను నిలుపుకోవాలని చెప్పారు.

కార్తీకమాసంలో ఏపీసీఎం పర్యటన

కార్తీక మాసోత్సవాల్లో భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రానున్నట్లు నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. శనివరం ఆమె క్షేత్రపరిధిలో పర్యటించి పలు ప్రాంతాలను పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.
MBNR-NT-98842

WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అందరికీ అందుబాటులో న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 26 : అందరికీ అందుబాటులో న్యాయ వ్యవస్థ ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి రాజేశ్‌బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబితతో కలిసి టోల్ ఫ్రీ నెంబర్ 15100ను ఆవిష్కరించారు. అనంతరం సైకాలజిస్టులతో కోర్టు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

మహిళా సంఘాల అభివృద్ధే లక్ష్యం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ

బల్మూర, అక్టోబర్ 26 : గ్రామాల్లో మహిళ సంఘాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం రాత్రి బల్మూరు ఐకేపీ అధ్వర్యంలో వరికొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను క్వింటాకు రూ.2300, రూ.2320 మద్దతు ధర ఉందన్నారు. రైతులు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటిరెడ్డి, గోవర్ధన్‌సాగర్, ఖదీర్, మహేశ్, శ్రీనివాసులు, అధికారులు ఏపీడీ లక్ష్మీనారాయణ, ఏపీవోచిట్టెమ్మ, సీసీలు కాంతారావు, రాజు, రూప్‌సింగ్, తాసీల్దార్ శ్రీకాంత్, రాఘవులు తదితరులు ఉన్నారు.

మాల ధారణ పోస్టర్లు ఆవిష్కరణ

అచ్చంపేట, అక్టోబర్ 26 : నల్లమలనీ మద్దిమడుగు ఆంజనేయస్వామి మాల ధారణ పోస్టర్లను శనివారం హైదరాబాద్ లోనీ ఎమ్మెల్యే వంశీకృష్ణ నివాసంలో ఆవిష్కరించారు. నవంబర్ 2నుంచి 5వరకు పెద్దసంఖ్యలో అచ్చంపేటకు వస్తారన్నారు. ఈ సందర్భంగా స్వాముల కోసం వసతులు ఏర్పాట్లు చేయాలని పీఠాధిపతి జయరాం ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఆలయాలభివృద్ధికి నిధులు మంజూరు

- చైర్మన్ బీరం మాధవరెడ్డి

మాట్లాడుతున్న మాధవరెడ్డి

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 26 : ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.కోటి మంజూరైందని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. భోగమహేశ్వరం పంచలింగాల కల్యాణ మండపం నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.50లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. అదే విధంగా కంపౌండ్‌వాల్‌కు రూ.12లక్షలు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎండోమెంట్ సీజీఎఫ్ గ్రాంట్ ద్వారా ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేస్తూ దేవదాయ శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లికృష్ణారావు, మంత్రి కొండాసురేఖల సహకారంతో ఆలయ అభివృద్ధికి మరింతగా పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, పవన్‌కుమార్, మత్రు, వెంకటయ్య, సంబుశోభ, వెంకటరమణ, అర్చకులు వీరయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరాలయ హుండీ లెక్కింపు శనివారం చేపట్టగా రూ.9,90,285 ఆదాయం సమకూరినట్లు చైర్మన్ తెలిపారు.

శనైశ్వరుడికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని వడ్డెమాన్ శనైశ్వరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయానికి చేరుకొని నల్లటి వస్త్రాలు, నువ్వులు, జిల్లేడు పూలు నువ్వుల నూనెతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, అర్చకులు విశ్వనాథశాస్త్రి, శాంతకుమార్, ఉమామహేశ్వర్, చంద్రయ్య, వెంకటేశ్, భక్తులు ఉన్నారు.

చేప పిల్లల పంపిణీ

బిజినేపల్లి, అక్టోబర్ 26 : మండల కేంద్రంలో శనివారం రెండవ రోజు చేప పిల్లల పంపిణీ కొనసాగింది. మత్స్యశాఖ అధికారి గంగారం మండలంలోని ఖానాపూర్, బిజినేపల్లి, వడ్డెమాన్, వట్టెం తదితర గ్రామాలకు పలురకాల చేపపిల్లలను అందజేశారు. 100 శాతం సబ్సిడీతో గ్రామాల్లోని కుంటలు చెరువుల్లో మత్స్యకారులు చేపలపెంపకానికి అందజేయడం జరిగిందన్నారు. మత్స్యకారులు ఆంజనేయులు, అల్లోజీ, బంగారయ్య తదితరులు ఉన్నారు.

ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 26 : వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన సూచన మాత్రమేనని, ఆదివారం జిల్లాకేంద్రంలోని జెడ్పీమైదానంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని చెన్నయ్య అన్నారు. శనివారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు ఉమ్మడి మాలల ఆత్మగౌరవసభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవసభకు మాలలుఅధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని మహదేవుని పేటకు చెందిన కృష్ణమ్మ శనివారం మృతిచెందడంతో వారి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్‌రెడ్డి, కృష్ణయ్యలతోపాటు మరికొందరు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బాలనీరు, శివశంకర్, మార్కెం డేవు, వెంకటయ్య, నర్సింహా, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు స్ఫూర్తి భాస్కర్‌రెడ్డి

బిజినేపల్లి, అక్టోబర్ 26 : ప్రతి ఉపాధ్యాయుడికి స్ఫూర్తి భాస్కర్ రెడ్డిఅని డీఈవో గోవిందరాజులు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలో పదేండ్లుగా ఇన్‌చార్జి మండల విద్యాధికారిగా పనిచేసిన భాస్కర్ రెడ్డికి శనివారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాజారెడ్డి, భాస్కర్‌గౌడ్, శివకుమార్, ప్రభాకర్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, బాలయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.

మహిళమెడలో పుస్తెలతాడు చోరీ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 26 : కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో పట్టపగలే గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో తిరుపతమ్మ అనే మహిళ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేది. శనివారం ఉదయం ఇంటివద్దకు విద్యుత్‌శాఖ సిబ్బంది అని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెతో మాట్లాడుతూ ఆమెపై దాడిచేసి మెడలోనుండి మూడు తులాల బంగారు పుస్తెలతాడును దోచుకుని చెవులకమ్మలు తీసే ప్రయత్నంలో ఆమె కేకలు వేయడంతో పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు సీసీ కెమెరాల ద్వారా లభించిన ఫుటేజీలతో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బైక్‌అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి

చార కొండ, అక్టోబర్ 26 : బైక్ అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై శంషుద్దీన్ కథనం ప్రకారం.. చారకొండకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ (54) కట్లు కట్టుకుంటూ నాటువైద్యం చేస్తూ జీవనం గడుపుతున్నాడు. సిరుసనగండ్ల గ్రామంలో ఓ వ్యక్తి కాళ్లు విరగడంతో ఇంటివద్దనే కట్లు కట్టడానికి తన బైక్‌పై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో శాంతిగూడెం మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో బైక్‌హ్యాండిల్‌కు ఉన్న క్లచ్‌లీవర్ శ్రీనివాస్‌గౌడ్ గొంతుకు కుడిపక్కకు లోపలికి బలంగా దిగడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఓ వ్యక్తి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం తెలిపారు. మృతుడికి భార్య చంద్రమ్మ, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్యఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

రెండు ఇళ్లల్లో చోరీ..

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 26 : మండలంలోని లింగసానిపల్లిలో రెండు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగసానిపల్లిలో సంగెంరాములు ఇంట్లో 12 తులాల బంగారు వస్తువులు, ఒక కిలో వెండి వస్తువులు, రూ.లక్ష, అదేవిధంగా కుమ్మరి వెంకటయ్య ఇంట్లో తులంబంగారు వస్తువులు, పదితులాల వెండి వస్తువులు గుర్తుతెలియని వ్యక్తులు దోచుకుపోయినట్లు బాధితులు తెలిపారు. చోరీకి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

బిజినేపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని అలుగుతండాకు చెందిన నార్యానాయక్ శనివారం మేక పిల్లలను ఇంటివద్ద ఉంచి మేకలను మేతకు తీసుకెళ్లాడు. జల్లకింద ఉంచిన మేక పిల్లలను ఎవరూలేని సమయంలో కుక్కలు దాడిచేసి చంపినట్లు తెలిపారు. వీటి విలువ రూ.80వేలు ఉంటుందని బాధితుడు విలపించాడు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తండా వాసులు కోరారు.

టైలరింగ్ ఉచిత శిక్షణ ప్రారంభం

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 26 : సత్యసాయి సేవా సంస్థ ద్వారా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సేవల అందిస్తున్నామని ఆలిండియా సత్యసాయి సేవల ఆర్గనైజేషన్ కమిటీ సభ్యుడు విష్ణువర్ధన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్యసాయి సేవా మందిరంలో ఏర్పాటు చేసిన ఉచితటైలరింగ్, మగ్గంతో బ్యాగుల తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు హకీం మురళి, రాష్ట్ర నైపుణ్య శిక్షణ బాధ్యులు మాధవీలత, జిల్లా కన్వీనర్ శంకర్, సాయిప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ విశ్వప్రసాద్, శిక్షకురాలు సుమలత, వివిధ సేవాసంస్థల కన్వీనర్లు సువర్ణ, అనిత, కౌన్సిలర్ లలిత, మనోహర్, బాలకృష్ణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

కొల్లాపూర్, అక్టోబర్ 26 : విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ సమాజ హితమే ఏబీవీపీ లక్ష్యమని జిల్లా కన్వీనర్ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏబీవీపీ పట్టణ కార్యదర్శిగా నంది భాస్కర్‌ను నియమించారు.

పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 26 : ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో నాగేంద్రం పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ప్రతివార్డులో డ్రైనేజీలు, చెత్త చెదారం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేయించాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

శంకరయ్య (ఫైల్)

బల్మూర, అక్టోబర్ 26 : విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతిచెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. చుట్టుప్రక్కల వివరాల ప్రకారం.. మండలంలోని కొండారెడ్డిపల్లి -చెన్నారం గ్రామాల సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుప్రక్కల రైతులు గమనించి వెంటనే అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ దవాఖానలో మృతి చెందాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారని హెడ్‌కానిస్టేబుల్ చాంద్‌పాషా తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా, విద్యుత్‌శాఖ అధికారులు ఆదుకోవాలని మృతుడి బంధువులు, గ్రామస్తులు కోరారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 26 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న సూచించారు. శనివారం కల్వకుర్తిలో బీఎస్పీ నాయకుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం కల్వకుర్తి ఇన్‌ఛార్జ్‌గా రాంచందర్‌ను నియమించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 26 : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శైలం, ప్రధానకార్యదర్శి రవీందర్ గౌరవాధ్యక్షుడు పోషయ్యలు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఎస్టీయూకు కూడా ఓటు హక్కు కల్పించడం ద్వారా వారికి సమాన ప్రాధాన్యతను కల్పించినట్లవుతుందన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న కార్యదర్శి

మద్యపాన నిషేధంపై అవగాహన

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని వెన్నచర్లలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేపట్టాలని గ్రామ యువకులు కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడంతో శనివారం గ్రామంలోని మహిళలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యనిషేధం అమలు పర్చడానికి మహిళలు తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, మహిళలు తదితరులు ఉన్నారు.

భూ అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి

వెల్దండ, అక్టోబర్ 26 : రోజురోజుకు భూ అక్రమదారుల అగడాలు పెరిగిపోతున్నాయని దీనిపై ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలని బీజేపీ కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కుప్పగండ్ల, బొల్లంపల్లి, అజిలాపుల్ తదితర గ్రామాల్లో భూ యజమానులకు తెలియకుండానే రాత్రికి రాత్రే భూములు ఇతర వ్యక్తులపై మార్చిడి జరిగాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి బాలస్వామి,యాదగిరి, పరమేశ్‌గౌడ్ ఉన్నారు.

పత్తిసాగుపై అవగాహన సదస్సు

పత్తిసాగుతున్న తెలుపుతున్న అధికారులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 26 : మండలంలోని కుమ్మెరలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి, సాగులో ప్రభావిత వైఫ న్యూమాటిక్ ప్లాంటర్‌తో నాటే విధానం గురించి వివరించారు. యాంత్రీకరణ పద్ధతిలో సాగు చేసి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం గురించి తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజశేఖర్, రామకృష్ణ, రఘువరణ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

ఇన్‌ఛార్జ్ తాసీల్దార్‌గా కేశవ్

ఉప్పునుంతల, అక్టోబర్ 26 : ఉప్పునుంతల ఇన్‌ఛార్జ్ తాసీల్దార్‌గా డిప్యూటీ తాసీల్దార్ కేశవ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలనే తాసీల్దార్‌గా బదిలీపై వచ్చిన ప్రమీల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో డీటీ కేశవ్‌ను ఆర్డీవోమాధవి ఆదేశాల మేరకు తాసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

కల్వకుర్తి, అక్టోబర్ 26 : మండలంలోని మార్చాలలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రూ.1.50లక్షలతో పాఠశాలలో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

సదర్‌కు యాదవులు తరలిరావాలి

అచ్చంపేట, అక్టోబర్ 26 : హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఆదివారం జరగనున్న సదర్‌కు యాదవులు తరలిరావాలని ఉమ్మడి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు కాశన్నయాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్‌కు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా యాదవులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

మహాసమ్మేళనం విజయవంతం చేయాలి

చార కొండ, అక్టోబర్ 26 : ధర్మసమాజ్‌పార్టీ (డీఎస్పీ) మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. శనివారం చారకొండలో సమ్మేళన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీ మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని నవంబర్3న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాగార్జున, వెంకటేశ్, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం

అచ్చంపేట ట